## 11వ పంచవర్ష ప్రణాళికలో మార్కెటింగ్ మరియు ఎగుమతుల ప్రోత్సాహక పథకము

## (2007–08 నుండి 2011–12)

**1.0 ఉపోద్ఘాతము:**

భారత దేశములో చేనేత పరిశ్రమ పెరుగుదల మరియు అభివృది నిమిత్తము వ్యాపారలావాదేవీలు మరియు మార్కెటింగ్ ముఖ్యమైనవిగా గుర్తించడము జరిగినది. ఉత్పత్తిదారుడు మరియు వినియోగదారుని మధ్య అనుసంధానము చేయడంలో స్థానిక మార్కెటింగ్ ప్రధానమైనది. ఈ సంధర్భముగా 10వ పంచవర్ష ప్రణాళిక కాలములో చేనేత అభివృద్ధి కమీషనరు కార్యాలయము వారు మార్కెటింగ్ ప్రోత్సాహక కార్యక్రమము పేరున ఒక పథకమును అమలు చేయడము జరిగినది. చేనేత పరిశ్రమ సర్వతోముఖాభివృద్ధి కొరకు, దేశీయంగా చేనేత వస్త్రోత్పత్తుల విక్రయములు పెంపుదల కొరకు, సాధారణ ప్రజలు మరియు చేనేత కార్మికులలో అవగాహన పెంపు కొరకు 'మార్కెంటింగ్ ప్రోత్సాహక కార్యాక్రమము' క్రింద చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్లు, ఉత్సవములు మరియు క్రాఫ్ట్ మేళాలు, అర్బన్ హాట్ ల మరియు మార్కెటింగ్ కాంప్లెక్స్ ల స్థాపన మొదలగునవి చేర్చబడినవి.

దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో భారతీయ చేనేత వస్త్ర అమ్మకముల పెంపుదలను దీర్ఘకాలిక ప్రయోజనాలపొందుటలో 'బ్రాండ్' కలిగియుండుట ఒక ముఖ్య సాధనముగా గుర్తించి భారత చేనేత ఉత్పత్తులకు చేనేత ముద్రను కేటాయించడము జరిగినది.

అదే విధముగా, 10వ పంచవర్ష ప్రణాళికా కాలములో చేనేత వస్త్ర ఎగుమతుల ప్రోత్సాహము కొరకు, చేనేత అభివృద్ధి కమీషనరు కార్యాలయము వారు చేనేత వస్త్ర ఎగుమతుల పథకమును అమలు పరచియున్నారు. ఎగుమతులకనుగుణమైన చేనేత వస్త్రముల ఉత్పత్తి చేపట్టుటకు గాను, అభివృద్ధి చేయు నిమిత్తము సదరు పథకము ఉద్దేశించబడినది. ఈ పథకము క్రింద ఎగుమతులకనుపైన చేనేత వస్త్రోత్పత్తులను అభివృద్ధిపరచుట, చేనేత వస్త్రములను గురించి ప్రచారము చేయుట మరియు సదరు చేనేత వస్త్రోత్పత్తులను అంతర్జాతీయ ఎగ్జిబిషన్ల లో పాల్గొనుట ద్వారాను మరియు కొనుగోలు అమ్మకముదారుల సమావేశము ఏర్పాటు చేయుట మొదలగునవి చేర్చబడినవి.

స్థానిక మరియు ఎగుమతి మార్కెట్లలో వివిధ మార్గాల ద్వారా మార్కెటింగ్ సౌకర్యములను పెంపుచేసే దిశగాను మరియు ఈ రెండు మార్కెట్లకు సంపూర్ణమైన మరియు సమగ్రమైన అనుసంధానము చేయు లక్ష్యముతో 10వ పంచవర్ష ప్రణాళిలో అమలు పరచబడిన 'మార్కెంటింగ్ ప్రోత్సాహక కార్యక్రమము' మరియు 'చేనేత ఎగుమతుల పథకమును' కొన్ని సవరణలలో విలీనము చేస్తూ, కొన్ని క్రొత్త భాగాలను అదనముగా చేరుస్తూ 'మార్కెటింగ్ మరియు ఎగుమతుల ప్రోత్సాహక పథకమును కేంద్ర ప్రతిపాదిత ప్రణాళిక పథకముగా 11వ పంచవర్ష ప్రణాళిక ప్రవేశపెట్టబడినది. ఈ పథకము క్రింద ఈ దిగువ రెండు కార్యక్రమాలు అమలు పరచబడుచున్నది.

1. మార్కెటింగ్ ప్రోత్సాహము.
2. చేనేత ఎగుమతుల ప్రోత్సాహము.

## 2.0 ‘మార్కెటింగ్ ప్రోత్సాహము’ యొక్క ముఖ్య ఉద్దేశలు:

అ. జాతీయ స్థాయిలో, ప్రాంతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మరియు జిల్లాస్థాయిలో ఎగ్జిబిషన్ల నిర్వహణ ద్వారా చేనేత వస్త్రముల అమ్మకములకు తోడ్పడుట.

ఆ. ఒకే చత్రము క్రింద దేశములోని వివిధ ప్రాంతములకు చెందిన నాణ్యమైన చేనేత వస్త్రములను కొనుగోలు చేయుటకు సౌకర్యము కల్పించుట.

ఇ. చేనేత రంగములో తయారగుచున్న అధునాతన డిజైన్లు మరియు వివిధరకముల వస్త్రముల గురించి వినియోగదారులలో అవగాహన కల్పించే దిశగా ఒక గవాక్షముగా సేవచేయుట.

ఈ. వినియోగదారులకు ఒకే ప్రదేశములో నాణ్యమైన చేనేత వస్త్రముల లభ్యత కొరకు ప్రధాన నగరాలలో మరియు పట్టణాలలో శాశ్వత ప్రాతిపదకన విక్రయశాలలు ఏర్పాటు కొరకు చేనేత సంస్థలకు మార్కెటింగ్ మౌళిక సదుపాయాల క్రింద సహకారము నందించుట.

ఉ. చేనేత వస్త్రముల మార్కెటింగ్ పెంపుదల లక్ష్యముతో ఒకే ప్రదేశములో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రముల ఒకే ప్రదేశములో లభ్యము చేయు నిమిత్తము సామూహిక వ్యాపార కార్యకలాపాలు ఏర్పాటు చేయుట.

ఊ. చేనేత కార్మికులలో డిజైన్లలోని మరియు సాంకేతిక కార్యక్రమాలలోని నూతన ఆవిష్కరణలు, రక్షణ మరియు సాంప్రదాయనైపుణ్యతలలో ప్రోత్సహించుట.

ఎ. చేనేత కార్మికుల మరియు సంస్థల యొక్క అవసరాల నిమిత్తము మార్కెటింగ్ మౌళిక సదుపాయాల కల్పన కొరకు సహాయమునందించుట.

ఏ. అంతర్జాతీయ మరియు ఇతర దేశీయ మార్కెట్లలో చేనేత ముద్రపై అవగాహన పెంపోదించుట మరియు అభివృద్ధి పరచుట.

ఐ. చేనేత రంగములో నాణ్యత మరియు ఉత్పాదకత పెంపుదల నిమిత్తము చేనేత కార్మికులలో పరిశ్రమలో జరుగుచున్న సాంకేతిక అభివృద్ధి మరియు నూతన ఆవిష్కరణలపై అవగాహన కల్పించడము.

## 3.0. మార్కెటింగ్ ప్రోత్సాహము క్రింద ఉపబాగాలు

పై పథకము క్రింద చేనేత వస్త్రముల ప్రోత్సాహము మరియు మార్కెటింగ్ నిమిత్తము విస్తృత పరిధి గల కార్యక్రమాలు నిర్ధేశించబడినవి. పై పథకమును సరళీ కృతమైన రీతిలో అమలు మరియు పర్యవేక్షణ జరుగు నిమిత్తము ఈ దిగువ భాగాలను చేపట్టడము జరుగును.

- ఎగ్జిబిషన్లు, ఉత్సవములు మరియు క్రాఫ్ట్ మెళాల నిర్వహణ.
- పట్టణ ప్రాంత అమ్మక కేంద్రాలు (అర్బన్ హాట్స్) స్థాపించుట.
- మార్కెటింగ్ సముదాయాలను స్థాపించుట.
- ప్రచారము మరియు అవగాహన.
- బౌగోళిక సూచిక చట్టము.

- o చేనేత మార్కెటింగ్ సముదాయము, జనపథ్, న్యూఢిల్లీ.
- o చేనేత ముద్ర.

పై భాగాల క్రింద కార్యక్రమాలు చేపట్టు నిమిత్తము అమలు పరచు సంస్థలు, నిధుల విడుదల చేయబడు విధానము ఈ దిగువ పొందుపరచడమైనది.

**<u>3.1 ఎగ్జిబిషన్లు, ఉత్సవములు మరియు క్రాఫ్ట్ మెళాల నిర్వహణ:</u>**

చేనేత కార్మికుల తమ ఉత్పత్తులను అమ్ముకొనుటకు, దేశములోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత వస్త్రములపై వినియోగదారులకు అవగాహన కల్పించుటకు గాను జాతీయ, ప్రాంతీయ, రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలలో ఎన్నో ఎగ్జిబిషన్లు నిర్వహించడము జరుగుచున్నది.

అదనముగా ప్రత్యేకమైన రకమువారీ, ప్రాంతీయ వారీ మరియు నూలు వారి వస్త్రోత్పత్తుల మార్కెటింగ్ మరియు ప్రోత్సాహము కొరకు సహాయము చేయడము జరుగుచున్నది. ఇంకను, చేనేత కార్మికులు క్రాఫ్ట్ మెళాలలో పాల్గొనుటకు సహకారమందించుట తద్వారా వినియోగదారునికి ఒకే చత్రము క్రింద వివిధ రకాల చేనేత వస్త్రముల లభ్యత కల్పించుటకు ఈ విభాగము క్రింద సహకారమందించడము జరుగును.

**<u>3.11. నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్ పో:</u>**

చేనేత డెవలప్ మెంట్ కమీషనరు, న్యూఢిల్లీ వారు మార్కెటింగ్ వ్యూహం మరియు పబ్లిసిటి చర్యల ప్రకారము జాతీయస్థాయి ఎక్స్ పోలు మరియు స్పెషల్ ఎక్స్ పోలు నిర్వహించుచున్నారు. కాల క్రమములో వీటి నిర్వహణ జనప్రియత పొందినవి మరియు ఈ ఎక్స పోలలో జరిగిన చేనేత వస్త్రముల అమ్మకములు యొక్కువగా జరిగినందు వలన వాటి ప్రాముఖ్యత పెరిగినది. సాధారణముగా ఈ ఎక్స్ పోల నిర్వహణ కాలపరిమితి రెండు నుండి మూడు వారములు ఉండును. రాష్ట్రము నుండి వచ్చుకోరిక మేరకు ప్రతిపాదించిన ప్రాంతముల మార్కెటింగ్ స్థోమత, నిధుల లభ్యత, జిల్లా స్థాయి ప్రదర్శనల మరియు క్రాఫ్ట్ మెళాల పూర్వనిర్ధారిత తేదీలను బట్టి, చేనేత్ర డెవలప్ మెంట్ కమీషనరు, న్యూఢిల్లీ వారు ప్రతి సంవత్సరము నిర్వహించు చేనేత వస్త్ర ప్రదర్శనలు, స్థలములు మరియు తేదీలు నిర్ణయించెదరు.

<u>పాల్గొనువారు:</u>

I. అన్ని స్థాయిలలోని హ్యాండ్లూమ్ అపెక్స్ కో-ఆపరేటివ్స్, కార్పోరేషన్లు/ఫెడరేషన్లు మరియు ప్రాథమిక సహకార సంఘములు.

II. కాపార్టు వారి నిబంధనల ప్రకారము చేనేత ఉత్పత్తులు చేపట్టే ప్రభుత్వేతర సంస్థలు (యన్.జి.ఓస్.).

III. చేనేత ఉత్పత్తులు చేపట్టే స్వయంసహాయక బృందములు.

ప్రతి ఎక్స్ పో నందు పాల్గొను వారి సంఖ్యను నిర్ణయించు సమర్ధ ప్రాధికారం చేనేత డెవలప్ మెంట్ కమీషనరు, న్యూఢిల్లీ కార్యాలయము వారికి కలదు.

**<u>అమలు పరచు సంస్థలు:</u>**

నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్ పో లను జాతీయ చేనేత సంస్థలయిన యన్.హెచ్.డి.సి., ఆకాష్ మొదలగునవి రాష్ట్ర ప్రభుత్వములు ప్రత్యక్షముగా గాని లేక రాష్ట్ర స్థాయి సంస్థ/ఫెడరేషన్ మరియు వీవర్స్ సెంటర్ వారిచే నిర్వహించబడును.

**<u>నిధుల సమీకరణ:</u>**

నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్ పో లనులో పాల్గొను వారి యొక్క మార్కెటింగ్ ను పెంపొందించుటగాను, మౌళిక సదుపాయములను, స్టాల్ అద్దె, విద్యుత్ చార్జీలు, పబ్లిసిటీ, ఆర్జిత సేవలు, అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు మొదలగు వాటి క్రింద ఆర్ధిక సహాయము మంజూరు చేయబడును. 15 లక్షల పై బడి జనాభా కలిగిన నగరములలో నిర్వహించు నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్ పో లకు రూ.38.00 లక్షలు, మిగిలిన నగరములలో అనగా 15 లక్షల తక్కువ జనాబా గల వాటి నందు నిర్వహించు ఎక్స్ పో లకు రూ.18.00 లక్షలు ఆర్ధిక సహాయము మంజూరు చేయబడును.

**<u>3.1.2: స్పెషల్ ఎక్స్ పోస్;</u>**

నేషనల్ హ్యాండ్ల్యూమ్ ఎక్స్ పోస్ కు అదనంగా చేనేత డెవలప్ మెంట్ కమీషనరు కార్యాలయము, న్యూఢిల్లీ వారు స్పెషల్ ఎక్స్ పోస్ కూడ నిర్వహించుచున్నారు. స్పెషల్ ఎక్స్ పోస్ వివిధ స్థాయిలలో అనగా జాతీయ స్థాయి, ప్రాంతీయ స్థాయి మరియు రాష్ట్రస్థాయిలలో నిర్వహించుచున్నారు. జాతీయ స్థాయి స్పెషల్ ఎక్స్ పో ప్రత్యేక ఫైబర్స్ అయిన ఉన్ని మరియు శిల్కు రకముల కొరకు లేక ప్రత్యేక ఉత్పత్తులయిన చీరలు మరియు హోమ్ పర్నిషింగ్ కొరకు నిర్వహించబడును. ప్రాంతీయ స్థాయి స్పెషల్ ఎక్స్ పో వివిధ ప్రత్యేక ప్రాంతీయ రాష్ట్రములలో ఉత్పత్తి అగు రకములకు నిర్వహించబడును. ఉదాహరణకు ఉత్తరవాయువ్య రాష్ట్రములలో ఉత్పత్తి అగు చేనేత రకముల కొరకు, దక్షణాది రాష్ట్రములలో ఉత్పత్తి అగు చేనేత కాటన్ రకముల కొరకు నిర్వహించబడును. ఒక రాష్ట్రములో ఉత్పత్తి అయ్యే రకముల కొరకు రాష్ట్ర స్థాయిలో స్పెషల్ ఎక్స్ పో నిర్వహించబడును. స్పెషల్ ఎక్స్ పో ల కాల పరిమితి రెండు వారముల నుండి మూడు వారముల వరకు ఉండును. ఆకాష్ న్యూఢిల్లీ వారు ఐ.టి.పి.వో. వారు ప్రతి సంవత్సరము ప్రగతిమైదానము న్యూఢిల్లీ నందు నిర్వహించు "ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫైయిర్" నందు అదనముగా స్పెషల్ ఎక్స్ పో ను నిర్వహించెదరు.

**<u>పాల్గోనువారు:</u>**

IV. అన్ని స్థాయిలలోని హ్యాడ్లూమ్ అపెక్స్ కో-ఆపరేటివ్స్, కార్పోరేషన్లు/ఫెడరేషన్లు మరియు ప్రాథమిక సహకార సంఘములు.

V. కాపార్టు వారి నిబందనల ప్రకారము చేనేత ఉత్పత్తులు చేపట్టే ప్రభుత్వేతర సంస్థలు (యన్.జి.ఓస్.).

VI. చేనేత ఉత్పత్తులు చేపట్టే స్వయంసహాయక బృందములు.

**అమలు పరచు సంస్థ:**

జాతీయ స్థాయి స్పెషల్ ఎక్స్ పో లను జాతీయ చేనేత సంస్థలయిన యన్.హెచ్.డి.సి., ఆకాష్, రాష్ట్ర ప్రభుత్వములు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ మరియు రాష్ట్ర చేనేత అపెక్స్ సహకార సంఘములు నిర్వహించెదరు. ప్రాంతీయ స్థాయి స్పెషల్ ఎక్స్ పో లను జాతీయ స్థాయి సంస్థలయిన యన్.హెచ్.డి.సి, ఆకాష్ వారిచే నిర్వహించెదరు. రాష్ట్ర స్థాయి స్పెషల్ ఎక్స్ పోలను రాష్ట్ర ప్రభుత్వములు లేక రాష్ట్ర స్థాయి చేనేత సంస్థ/అపెక్స్ సహకార సంఘములు/ఫెడరేషన్ వారు నిర్వహించెదరు.

**నిధుల సమీకరణ:**

జాతీయ స్థాయిలో నిర్వహించు స్పెషల్ ఎక్స్ పో లకు అయ్యే ఖర్చులు స్టాల్ అద్దె, మౌలిక సదుపాయములు మరియు పబ్లిసిటీ కొరకు రూ.20.00 లక్షలు ఆర్థిక సహాయము మంజూరు చేయబడును. ప్రాంతీయ స్థాయిలో నిర్వహించు స్పెషల్ ఎక్స్ పో లకు అయ్యే ఖర్చులు స్టాల్ అద్దె, మౌళిక సదుపాయములు మరియు పబ్లిసిటి కొరకు రూ.10.00 లక్షలు ఆర్థిక సహాయము మంజూరు చేయబడును. రాష్ట్రస్థాయిలో నిర్వహించు స్పెషల్ ఎక్స్ పో లకు అయ్యే ఖర్చులు స్టాల్ అద్దె, మౌలిక సదుపాయములు మరియు పబ్లిసిటీ కొరకు మంజూరు అయ్యే ఆర్థిక సహాయము రూ.8.00 లక్షలకు నియంత్రించబడును. అయితే ఉత్తరాది రాష్ట్రములలో నిర్వహించే రాష్ట్రస్థాయి స్పెషల్ ఎక్స్ పో ల నిర్వహణకు అయ్యే ఖర్చులు స్టాల్ అద్దె, మౌళిక సదుపాయములు మరియు పబ్లిసిటి క్రింద అయ్యే ఖర్చులు అధికముగా ఉండును కావున వాటికి రూ.10.00 లక్షలు ఆర్థిక సహాయము మంజూరు చేయబడును. పై తెలిపిన మొత్తములు లేక నికరముగా అయిన నిర్వహణ ఖర్చులలో యేది తక్కువయిన సదరు మొత్తము మంజూరు చేయబడును.

### 3.1.3 జిల్లాస్థాయి ప్రదర్శనలు

చేనేత అభివృద్ధి కమిషనరు, న్యూఢిల్లీ కార్యాలయము వారు 1996 – 97వ సంవత్సరము నుండి చేనేత ఉత్పత్తు; మార్కెటింగ్ అభివృద్ధి కొరకు జిల్లా స్థాయి ప్రదర్శనలు / పెయిర్స్/పండుగల ద్వారా చేయూత యిచ్చుచున్నది . ఈ ప్రదర్శనల యొక్క ప్రాముఖ్యత మరియు ప్రయోజనములను దృష్టిలో ఉంచుకొని వీటిని 11వ పంచవర్ష ప్రణాళిక నందు కూడ కొనసాగించవలయునని నిర్ణయించడమైనది.

రాష్ట్రముల నుండి వచ్చు కోరిక మేరకు ప్రతిపాదించిన ప్రాంతముల మార్కెటింగ్ స్థోమత, నిధుల లభ్యత, జిల్లా స్థాయి ప్రదర్శనల మరియు క్రాఫ్టు మేళా పూర్వ నిర్ధారిత తేదీలను బట్టి, చేనేత డెవలప్ మెంట్ కమీషనరు, న్యూఢిల్లీ వారు ప్రతి సంవత్సరము నిర్వహించు చేనేత వస్త్ర ప్రదర్శనలు, స్థలములు మరియు తేదీలు నిర్ణయించెదరు.

ఇందులో పాల్గొను వారు చేనేత ఉత్పత్తులు మాత్రమే అమ్ముటకు అనుమతించబడును.

**పాల్గొనువారు ;**

జిల్లా స్థాయి ప్రదర్శనలలో దిగువ తెలిపిన సంస్థలు / వ్యక్తులు మాత్రమే పాల్గొనుటకు అర్హత కలదు.

- చేనేత కార్మికులు
- ప్రాథమిక చేనేత సహకార సంఘములు

**అమలు పరచు సంస్థలు ;**

జిల్లా స్థాయి ప్రదర్శనలు ఈ దిగువ తెలిపిన సంస్థలు నిర్వహించుటకు అనుమతించబడును.

- రాష్ట్రము / కేంద్రపాలిత ప్రాంతములలోని సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ వారు
- రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థలు
- రాష్ట్ర స్థాయి చేనేత సహకార ఫెడరేషన్లు / అపెక్స్ సొసైటీలు
- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు
- వీవర్సు సర్వీసు సెంటర్లు
- ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ పథకము క్రింద హ్యాండ్లూమ్ క్లస్టర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ క్రింద ఎన్నిక కాబడిన "హ్యాండ్లూమ్ క్లస్టర్ " ను అమలు పరచు సంస్థలు .

**నిధుల సమీకరణ;**

ప్రతి జిల్లా వస్త్ర ప్రదర్శన నిర్వహణకు మౌలిక సదుపాయముల క్రింద రూ. 1.50 లక్ష మరియు పబ్లిసిటి క్రింద రూ 0.50 లక్షలు కలిపి మొత్తము రూ . 2౦౦౦ లక్షలు మంజూరుకు అర్హత కలదు. అవసర మయినచో 50 శాతము మొత్తము అడ్వాన్సుగా విడుదల చేయబడును. మిగిలిన 50 శాతము మొత్తము లేక నికరముగా అయిన ఖర్చు, ఏది తక్కువ అగునో ఆ మొత్తమును సదరు వస్త్ర ప్రదర్శన పూర్తి అయిన పిదప ఆడిట్ చేసిన ఖర్చుల వివరములను సంబందిత సంచాలకులు , చేనేత మరియు జౌళి శాఖ ద్వారా అందిన వెంటనే చెల్లించిబడును. ఈ ప్రదర్శన కొరకు అయ్యే అద్దె డిస్ ప్లే స్ట్రక్చర్ / డెకరేషన్ రవాణా ఖర్చులు, విద్యుత్ ఖర్చులు, నీటి సరఫరా మరియు ప్రచార ఖర్చులను మాత్రమే తిరిగి చేల్లించబడును. వస్త్రప్రదర్శన యొక్క అద్దెకు సంబంధించి మరియు నిర్మాణమునకు సంబంధించిన ఖర్చు యొక్క ఓచరు అడిట్ లెక్కలతో తప్పనిసరిగా మొత్తము పరిష్కారము కొరకు పంపవలయును.

ఫీల్డ్ నందు తనిఖీ కొరకు నామినేట్ చేయబడిన వీవర్సు సర్వీసు సెంటరు వారికి అదనముగా రూ. 2500/- లు చెల్లింబడును.

**3.1.4 .క్రాఫ్టు మేళాలు:**

చేనేత డెవలప్ మెంట్ కమీషనరు మరియు హస్తకళల డెవలప్ మెంట్ కమీషనరు, న్యూఢిల్లీ వారిచే సంయుక్తముగా (క్రాఫ్టు మేళా నిర్వహించబడును. ఈ విభాగము క్రింద, హైదరాబాద్ లోని సూరజ్ కుంద్ (హర్యానా), ఉదయ్ పూర్ లోని శిల్పగ్రామ్ (రాజస్థాన్), ఆగ్రాలోని తాజ్ మహోత్సవ్, మాదాపూర్ హైదరాబాదులోని శిల్పారామం (ఆంధ్రప్రదేశ్), పాటియాలాలోని పాటియాల హెరిటేజ్ పండుగ (పంజాబ్), భువనేశ్వర్, ఒరిస్సానందు జరుగు జోనల్ క్రాఫ్ట్ మేలా మరియు మహరాష్ట్రలోని ముంబాయి నమదు జోనల్ క్రాఫ్ట్ మేలలో జరుగు ప్రదర్శనలలో పాల్గొనుటకు చేనేత కార్మికులను పంపబడును.

కేంద్ర పర్యాటక శాఖ వారి అనుమతితో అవసరమయినచో క్రొత్తగా క్రాఫ్ట్ మేలాలను కలుపవచ్చును. క్రాఫ్ట్ మేలాలను నిర్వహించు ముఖ్య ఉద్దేశ్యము చేనేత ఉత్పత్తులు మరియు హస్తకలల అమ్మకములను వృద్ధిచేయుట. పై తెలిపిన క్రాఫ్ట్ మేలాలు సంవత్సరము పాటు ఉండును. చేనేత కార్మికులు మరియు చేతి వృత్తిదారులకు తమ

సాంప్రదాయ నైపుణ్యమును మరియు అందమైన డిజైన్లు మరియు చేనేత ఉత్పతుల రకములను వినియోగదారులకు ప్రదర్శించుటకు క్రాఫ్ట్ మేలాలు అవకాశము కలిగించును.

మార్కెట్ నందు గల అవసరము మరియు వినియోగదారుల అభిరుచి మేరకు ప్రతిభ కనపరచు అవకాశము చేనేత కార్మికునికి ఈ క్రాఫ్ట్ మేలాలు అవకాశము కల్పించును. అలాగే మార్కెట్ నందు గల చేనేత మరియు హస్తకళల ఉత్పత్తుల సందర్శకులు కూడ.

## పాల్గొను వారు:

జాతీయ అవార్డు గ్రహీతలు, మెరిట్ సర్టిఫికెట్ పొందిన వారు, రాష్ట్ర అవార్డు గ్రహీతలకు ప్రాముఖ్యము ఇవ్వబడును. ఇతర చేనేత కార్మికులు కూడ పాల్గొనవచ్చును.

## అమలుపరచు సంస్థ:

క్రాఫ్ట్ మేలాలను నిర్వహించు స్థలములో రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిర్ణయించబడిన సంస్థలు ఈ క్రాఫ్ట్ మేలాలను నిర్వహించవచ్చును. క్రాఫ్ట్ మేలాలను దిగువ తెలిపిన సంస్థలు నిర్వహించును.

| | |
|---|---|
| 1. సూరజ్ కుంద్ మేలా | సూరజ్ కుంద్ మేలా అధారిత, హర్యానా ప్రభుత్వము |
| 2. శిల్పాగ్రామ్ | శిల్పాగ్రామ్ మేలా అధారిత, పశ్చిమ ప్రాంత సాంస్కృతిక సెంటర్, సాంస్కృతిక విభాగము, రాజస్థాన్ ప్రభుత్వము. |
| 3. శిల్పారామమ్ | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే నిర్ణయించు సంస్థ. |
| 4. తాజ్ మహోత్సవ్ | పర్యాటక శాఖ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము వారిచే నిర్ణయించు సంస్థ. |
| 5. పాటియాల హెరిటేజ్ పండుగ | పర్యాటక శాఖ, చండీగర్, పంజాబ్ |
| 6. జోనల్ క్రాఫ్ట్ మేలా, భువనేశ్వర్ | ఒరిస్సా ప్రభుత్వము వారిచే నిర్ణయించు సంస్థ. |
| 7. జోనల్ క్రాఫ్ట్ మేలా, ముంబాయి | మహారాష్ట్ర ప్రభుత్వము వారిచే నిర్ణయించు సంస్థ. |
| 8. జోనల్ క్రాఫ్ట్ మేలా, గ్యాలియర్ | మధ్యప్రదేశ్ ప్రభుత్వము వారిచే నిర్ణయించు సంస్థ |

## నిధుల సమీకరణ:

క్రాఫ్ట్ మేలా నిర్వహణకు సంబంధించి నికర మౌలిక మరియు ప్రచార ఖర్చుల నిమిత్తము రూ.10.00 లక్షల పరిమితి వరకు ఆర్థిక సహాయమును క్రాఫ్ట్ మేలాను నిర్వహించు సంస్థకు మంజూరు చేయబడును. ఈ నిర్వహణ కొరకు మౌలిక సదుపాయముల క్రింద స్టాల్స్ కొరకు తాత్కాలిక/శాశ్వత నిర్మాణ ఖర్చులు, పాల్గొను చేనేత కార్మికులకు వసతుల కల్పన, విద్యుత్ ఖర్చులు, నీటి సరఫరా ఖర్చులు మరియు సంబందిత ఖర్చులు అనుమతించబడును. ప్రచార నిమిత్తము అయ్యే ప్రకటన ఖర్చులు, హోర్డింగు ఖర్చులు, పోస్టర్ల ప్రింటింగ్ ఖర్చులు, కరపత్రముల ప్రచురణ ఖర్చులు మొదలగు వాటిని అనుమతించబడును. అవసరమయినచోట 50 శాతమునకు లోబడిన మొత్తమును బయానా (అడ్వాన్సు) గా విడుదల చేయబడును.

## 3.2 అర్బన్ హాట్స్ నిర్మాణము

అర్బన్ హాట్స్ పథకము 1997–98 వ సంవత్సరములో ప్రవేశపెట్టబడినది. ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశ్యము దేశములోని ముఖ్యమైన ప్రదేశములలో శాశ్వత మార్కెట్ మౌలిక సదుపాయములను కల్పించి, సదరు మార్కెట్ సదుపాయములను ఢిల్లీహాట్ పద్ధతిలో చేనేత కార్మికులకు/చేతిపని వారులకు కేటాయించుట. ఈ పథకము క్రింద అవసరమయ్యే నిధులను చేనేత అభివృద్ధి కమీషనరు, కార్యాలయము మరియు హ్యాండిక్రాఫ్ట్ అభివృద్ధి కమీషనరు కార్యాలయము మరియు సంబందిత రాష్ట్రప్రభుత్వముల వారు 35%:35%:30% నిష్పత్తిలో మంజూరు చేయుదురు.

ఈ విభాగము నందు దేశములోని ముఖ్యమైన పర్యాటక మరియు వ్యాపార ప్రాముఖ్యత కలిగిన ప్రదేశములలో "అర్బన్ హాట్స్" నిర్మించబడును. ఇందులో పాల్గొను చేనేత కార్మికులు/చేతిపనివారు తమ ఉత్పత్తులను వినియోగదారులకు ముఖాముఖిగా అమ్మవచ్చును. ఇందు వలన చేనేత కార్మికులకు/చేతి పనివారలకు మధ్యవర్తుల బెడద ఉండదు. అర్బన్ హాట్ మరొక లక్షణము యేమనగా దేశములోని వివిధ ప్రాంతములలో భారత అధికారిక ప్రమైమమమ ప్రకారము తయారయ్యే రకములను వంతు మార్పిడి ప్రకారము అమ్ముకొనుటకు అవకాశము కల్పించుట.

### అర్బన్ హాట్ ప్రాజెక్టుల ఎన్నిక:

అర్బన్ హాట్స్ నిర్మాణము కొరకు వచ్చు ప్రతిపాదనలను దిగువ తెలిపిన పాలక మండలి పరిశీలించును.

| | | |
|---|---|---|
| 1. చేనేత డెవలప్ మెంట్ కమీషనరు | – | ఛైర్మన్ |
| 2. హస్తకళల డెవలప్ మెంట్ కమీషనరు | – | మెంబరు |
| 3. డిప్యూటి సెక్రటరి/డైరక్టరు (ఐ.యస్.డబ్లు) యమ్/ఒ.టెక్స్ టైల్స్ | – | మెంబరు |

అంతేకాక అర్బన్ హాట్స్ విదాన రచన మరియు సమగ్ర నియంత్రణ బాధ్యత పాలకవర్గం పై ఉన్నది. దిగువ తెలిపిన మెంబర్లతో గల పాలకవర్గమును, అర్బన్ హాట్ మంజూరు కాబడిన ప్రతి రాష్ట్రములోని ప్రభుత్వము వారు ప్రకటించి మరియు దిగువ తెలిపిన మెంబర్లతో ఏర్పాటు చేయు పాలక వర్గమునకు అర్బన్ హాట్ పై విధాన రచన మరియు సమగ్ర నియంత్రయ బాధ్యత కలదు.

| | | |
|---|---|---|
| 1. రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరి – హ్యాండ్లూమ్స్/హ్యాండిక్రాఫ్ట్ ఇన్ చార్జి | – | ఛైర్మన్ |
| 2. రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరి – పర్యాటక శాఖ | – | మెంబరు |
| 3. రాష్ట్ర ప్రభుత్వ డైరక్టరు హ్యాండ్లూమ్స్/హ్యాండిక్రాఫ్ట్ | – | మెంబరు |
| 4. చేనేత డెవలప్ మెంట్ కమీషనరు వారి ప్రతినిధి, జౌళి మంత్రిత్వ శాఖ | – | మెంబరు |
| 5. హ్యాండ్లూమ్స్/హ్యాండిక్రాఫ్ట్ కమీషనరు వారి ప్రతినిధి మంత్రిత్వ శాఖ | – | మెంబరు |
| 6. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రతినిధి | – | మెంబరు. |

**అమలుపరచు సంస్థ:**

కావలసిన ఆర్థిక వనరులు మరియు నిర్వహించు సమర్థత కలిగిన రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్స/ హ్యాండ్లూమ్స్ డెవలప్ మెంట్ కార్పోరేషన్లు/రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థలు ఈ పథకుమును అమలు పరచును.

1. జౌళి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము – 70% – రూ. 210.00 లక్షలు ఈ మొత్తమును చేనేత డెవలప్ మెంట్

కమీషనరు మరియు హస్తకళల అభివృద్ధి కమీషనరు

సమానముగా భరించును.

2. రాష్ట్రప్రభుత్వ సంస్థ – 30% - రూ.90.00 లక్షలు

కేంద్ర సాయము రూ.210.00 లక్షలు మాత్రమే ఇంతకు మించి మొత్తము కావలసినచో సదరు మొత్తమును సంబందిత రాష్ట్ర ప్రభుత్వము/అమలు పరచు సంస్థ వారు భరించవలయును.

అంతేకాక ఈ పథకపు ప్రచార ఖర్చు క్రింద మొదటి సంవత్సరము రూ.15.00 లక్షలు మరియు రెండవ సంవత్సరము రూ.10.00 లక్షలు జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారు గ్రాంటు క్రింద మంజూరు చేయుదురు.

**3.3. మార్కెటింగ్ సముదాయాల స్థాపన:**

చేనేత కార్మికులకు/ఏజన్సీలకు శాశ్వత ప్రాతిపదికన మార్కెటింగ్ సౌకర్యాల కల్పనలో 'మార్కెటింగ్ సముదాయాల స్థాపన' ఈ భాగము క్రింద ఉద్దేశించబడినది. ఈ భాగము క్రింద దేశములోని ప్రధాన నగరాలు మరియు పట్టణాలలో 'వన్ స్టాప్ షాపింగ్' విధానముగా 'మార్కెటింగ్ సముదాయాలను ఏర్పాటు చేయడము జరుగుతుంది. ఈ విధానము వలన వినియోగదారునికి చేనేత ఏజన్సీలకు సంబంధించిన నాణ్యమైన చేనేత వస్త్రములను నేరుగా ఎంపిక చేసుకునే సౌలభ్యమేర్పడుతుంది. దీని క్రింద చేనేత అభివృద్ధి కమీషనరు వారు నగరాలను/పట్టణాలను గుర్తిస్తారు. పై కార్యక్రమాల అమలు నిమిత్తము అమలు పరచే ఏజన్సీలు నగరాలలో /పట్టణాలలో అనువైన స్థలాలను గుర్తిస్తాయి. ఈ సముదాయములలో పాల్గొనబోవు అద్వమైన చేనేత సంస్థలను కూడ 'అమలు పరచే ఏజన్సీ' గుర్తించి జాబితా రూపొందిస్తారు.

**పాల్గొను సంస్థలు**

1. జాతీయ స్థాయి చేనేత సంస్థలు
2. రాష్ట్రస్థాయి చేనేత అభివృద్ధి కార్పోరేషన్లు
3. రాష్ట్రస్థాయి చేనేత సహకార సంస్థలు
4. ప్రాంతీయ/ప్రాథమిక చేనేత సహకార సంఘాలు / ఫెడరేషన్లు
5. చేనేత ఎగుమతుల ప్రోత్సాహక సంస్థ
6. చేనేత అభివృద్ధి కమీషనరు వారి ఆమోదము పొందిన మరియే ఇతర చేనేత ఏజన్సీలు / చేనేత ఎగుమతిదారులు

## మార్కెటింగ్ సముదాయాల నిర్వహణ

మార్కెటింగ్ సముదాయాల నిర్మాణము/కొనుగోలు పూర్తయిన తర్వాత వీటి నిర్వహణ చేనేత అభివృద్ధి కమీషనరు వారిని సంప్రదించిన మీదట పాల్గొను సంస్థల ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేయు పాలక వర్గమునకు అప్పగించబడును.

## అమలు ఏజన్సీ:

ఈ పథకమును అమలుపరచు నిమిత్తము ఆర్థిక పరిపు, సంస్థాగత వనరులు కలిగిన జాతీయ స్థాయి సంస్థలైన జాతీయ చేనేత అభివృద్ధి కార్పొరేషన్ (NHDC), చేనేత ఎగుమతుల ప్రోత్సాహక సంస్థ (HEPC), ఆకాష్ (ACASH) లేదా రాష్ట్రస్థాయి చేనేత సహకార సంఘమును ఎంపిక చేసెదరు. రాష్ట్రస్థాయి చేనేత సహకార సంఘమును ఎంపిక చేయవలెనంటె సంబందిత రాష్ట్ర ప్రభుత్వము సిఫార్సు చేయవలెను. మార్కెటింగ్ సముదాయాలలో పాల్గొనుటకు పూరిస్థాయిలో చేనేత సంస్థల నుండి అంగీకారమును పొందవలెను. అమలు ఏజన్సీలు, ఏర్పాటు చేయ తలపెట్టబడిన మార్కెటింగ్ సముదాయము పెట్టుబడికి తగ్గట్టుగా లాభాల నార్జించేటట్లుగా విధిగా చూడవలెను. అమలు ఏజన్సీ సదరు మార్కెటింగ్ సముదాయము నిర్మాణము/సేకరణ పూర్తయిన తర్వాత తనకు తానుగా దానిని నిర్వహించకొన వచ్చును లేదా అందులోని షాపులు అర్హమైన చేనేత ఏజన్సీలకు అమ్మకము లేదా లీజునకివ్వవచ్చును.

గుర్తించ బడిన అమలు పరచు సంస్థ రాష్ట్ర ప్రభుత్వములు/ స్థానిక సంస్థలు/భూమి అభివృద్ధి సంస్థలు/నిర్మాతలు మరియు పేరొందిన వ్యవస్థాపకుల్తో సమన్వకర్తగా వ్యవహరించుచు చేనేత అభివృద్ధి కమేషనరు వారి ఆమోదించ బడిన ప్రకారము సరిపడు మార్కెటింగ్ కాంప్లెక్స్ లేక అటువంటి కాంప్లెక్స్ నిర్మాణము పొందుటకు కృషి చేయవలెను.

## వనరుల సమీకరణ

ప్రాజెక్టుకు సంబందించి వనరుల సమీకరణ దిగువ తెలిపిన విధముగా ఉండును.

1. ఈ పథకము క్రింద కావలిసిన ఆస్థి కొనుగోలు కొరకు లేక మార్కెటింగ్ కాంప్లెక్స్ నిర్మాణము కొరకు కార్పస్ ఫండును యేర్పాటు చేసి సదరు ఫండును జాతీయ చేనేత అభివృద్ధి సంస్థ (యన్.హెచ్.డి.సి.) వారిఆధ్వర్యములో ఉంచబడినది.కావలిసిన ఆస్థి కొనుగోలు/నిర్మాణము పూర్తి అయిన తదుపరి యన్.హెచ్.డి.సి. వారు అందులో పాల్గొను చేనేత సంస్థల నుండి 50 శాతము మొత్తమును వసూలు చేయుదురు.

2. ఈ పథకము క్రింద మార్కె టింగ్ కాంప్లెక్స్ కొనుగోలు/నిర్మాణము కొరకు మరియు షోరూము లోపలి అలంకారము కొరకు కావలసిన మొత్తములో 50 శాతమును కేంద్ర ప్రభుత్వము వారు గ్రాంటు క్రింద అమలు పరచు సంస్థకు మంజూరు చేయుదురు.మిగిలిన 50 శాతము మొత్తమును పథకము అమలు

పరచు సంస్థ భరించ వలయును.కేంద్ర ప్రభుత్వము వారు తమ వాటా క్రింద మంజూరు చేయు 50 శాతము మొత్తము గరిష్టముగా రు.5.00 కోట్లు వరకు ఉండును.

3. సాధారణ ప్రాంతములలోని మార్కెట్ కాంప్లెక్స్ లలో లోపల అలంకరణకు మరియు బయట ప్రాంతములందు భూతల దృశ్యము గావించుటకు కావలసిన నిధులు 100 శాతము మొత్తమును కేంద్ర ప్రభుత్వము వారు భరించెదరు.

4. అమలు పరచు సంస్థ మార్కె టింగ్ కాంప్లెక్స్ లోని షోరూములను చేనేత సంస్థలకు వంతుల వారిగా అద్దెకు/కౌలుకు లేక పూర్తిగా అమ్మకము చేయవచ్చును.

5. మార్కెట్ కాంప్లెక్స్/షోరూముల పునరుద్ధరణ,నిర్వహణ కొరకు కావలసిన రికరింగ్ వ్యయమును అమలు పరచు సంస్థ/అను భోగదారుడు (ఆక్యుపంట్) సందర్భానుసారముగా భరించవలెను.

6. చేనేత సంస్థల ఒకసారి కేటాయించిన షోరుములను మూసివేయవలయుననిన/యితరులకు అమ్మకము చేయవలయుననిన చేహేత అభివృద్ధి కమీషనరు వారి ముందుస్తు అనుమతితో మరియు వారు నిర్ణయించిన వెల ధర ప్రాకారము ఇవ్వవలెను.

7. షోరుములకు సంబందించిన ఖర్చులు అనగా రిజిష్ట్రేషన్ ఖర్చులు,ఆస్థి పన్నుమొదలహు వాటికి షోరుము యజమాని భరించవలెను.

8. అనుబంధ సంస్థకు ఆస్తి కొనుగోలుకు కావలసిన మొత్తములో 50% బయానాగా (అడ్వాన్సు) విడుదల చేయుటకు కావలసిన పూర్తి ప్రతిపాదనలు అందిన వెంటనే చేనేత అభివృద్ధి కమీషనరు నిర్ణయించిన మేరకు ముందుస్తు నమోది కొరకు కావలసిన బయనా తమవాటా మొత్తమును పాల్గొను సంస్థ చెల్లించ వలసి ఉండును.

3.4. <u>ప్రచారము మరియు జాగృతి(పబ్లిసిటి మరియు అవేర్ నెస్)</u>

అసంఘటిత రంగములో వ్యవసాయము తరువాత రెండవ స్థానములో ఉపాధి కల్పించు చున్న చేనేత రంగమును పై స్థాయిలో ఉంచుటకు ప్రచారము చేయుట ముఖ్యము. భారత వారసత్వము ఒక భాగమయిన చేనేతలు మన దేశపు గొప్పతనమును చేనేత కారులు తమ కళా నైపుణ్యమో ద్వారా చాటుచున్నారు.చేనేత రంగం అభివృ ద్ధికి మరియు చేనేత సంక్షేమము కొరకు వివిధ పధకములను రూపొందించడము/అమలుపరచడము జరుగు చున్నది.ప్రచారము మరియు జాగృతి కార్యక్రమములు చేనేత కార్మికులను మరియు చేనేత పరిశ్రమను వృద్ధి లోనికి తెచ్చుటకు ఉపయోగ పడును.మరియు డిజైన్లు,సాంకేతిక నై పుణ్యము మరియు సంబంధిత విషయములలో అభివృద్ధి చెందుటకు ఉపయోగ పడును.

-----